జూనియర్ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

భీమ్‌గల్,నవంబర్ 1: ప్రభుత్వ జూనియర్ కళాశాల వత్తివిద్యా కోర్సు చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు బుధవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మండల కేంద్ర లోని కోఆపరేటివ్ బ్యాంక్, వివిధ ప్రభుత్వ సంస్థలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ అబ్బ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

శక్కర్‌నగర్, నవంబర్ 1: ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా విధివిధానాలను ఆయా రాజకీయ పార్టీలు సమగ్రంగా పాటించాలని బోధన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో బి.రాజాగౌడ్ సూచించారు. బుధవారం సాయంత్రం బోధన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన ఎన్నికల అవగాహన సదస్సులో ఆయన పలు సూచనలు చేశారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆర్డీవో కార్యాలయంలోనే ఉంటుందని, నామినేషన్ ఫారాలు నింపే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు నలుగురు వ్యక్తులకు మాత్రమే నామినేషన్ కేంద్రానికి అనుమతి ఉందని ఆయన వెల్లడించారు. ఆర్డీవో కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు 144వ సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎన్నికల అధికారి బి.రాజాగౌడ్‌తోపాటు తహసీల్దార్ కె.గంగాధర్, డిటీ శశిభూషణ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వీఆర్ దేశాయ్, జునేద్ అహ్మద్, సుధాకర్ చారీ, ఖదీర్ అహ్మద్, అంకు దామోదర్, సింగాడే పాండు, గంగాధరప్ప, ఏశాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో

బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు

ఏర్గట్లలో ఎంపీపీ, జడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

నవీపేట్ మండలం మిట్టాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు

ఏర్గట్ల/రెంజల్/నవీపేట, నవంబర్ 1: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై పలు పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఏర్గట్లకు చెందిన కూరాకుల ముదిరాజ్ సంఘంలోని 27 కుటుంబాలు ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రజాప్రతినిధులు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉంటామని కుల సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సున్నపు అంజయ్య, పార్టీ నాయకుడు పాల్గొన్నారు.

రెంజల్ మండలంలోని కళ్యాపూర్ సర్పంచ్ కాశం నిరంజని, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కాశం సాయిలు సమక్షంలో వార్డు సభ్యురాలు బీఆర్ఎస్‌లో చేరారు. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ గెలుపును ఆపడం ఎవరి తరంమూ కాదని, వార్డు సభ్యురాలు చాకలి శివమ్మ, కాశం దుర్గా మణి తిరిగి సొంత గూటికి చేరినట్లు రైతు బంధు సమితి మండల కన్వీనర్ కాశం సాయిలు తెలిపారు.

రెంజల్ మండలం కళ్యాపూర్‌లో సర్పంచ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యురాలు

నవీపేట మండలంలోని మిట్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్థానిక బీఆర్ఎస్ నాయకులు వి.కిశోర్‌రావు, ప్రదీప్‌రావు, సర్పంచ్ సతీశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

బోధన్, నవంబర్ 1: ఈనెల 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో బోధన్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజులుగా కార్యాలయానికి రంగులువేశారు. కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తుతో పాటు, 144వ సెక్షన్ అమలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏర్గట్ల, నవంబర్ 1: దుబ్బాక ఎంపీ కొత్త ప్రభాకర్‌పై కత్తి దాడి చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ బీఆర్ఆర్ నాయకులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో ఆర్ఐకి బుధవారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణనందం, ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి పక్ష పార్టీలకు ఓటమి భయం పట్టిందని, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

జానకంపేట్ సర్పంచ్ మృతి

ఎడపల్లి, నవంబర్ 1: జానకంపేట్ సర్పంచ్ పొట్టోల్ల సాయిలు (45) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. 15రోజుల క్రితం అస్వస్థతకు గురికాగా, కుటుంబీకులు ఆయనను ముందుగా నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానాలో చేర్పించారు. పరిస్థితి మెరుగుపడకపోవడంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. సాయిలుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

పొట్టోల్ల సాయిలు (ఫైల్)

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బోధన్ రూరల్/నవీపేట, నవంబర్ 1: బోధన్, సాలూరా మండలాల్లోని అన్ని గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లిలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డితో కలిసి నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. నవీపేట మండంలో నూతనంగా ఏర్పడిన మిట్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. మిట్టాపూర్ గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే షకీల్‌కు గ్రామం నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాల నాయకులతో వారు సమావేశమై బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ నాయకులు అల్లం రమేశ్, సర్పంచ్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బోధన్‌లో 'యువ గర్జన' మహాసభ

శక్కర్‌నగర్, నవంబర్ 1: బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ క్రీడా మైదానంలో గురువారం బీఆర్ఎస్ ' యువ గర్జన' మహాసభ నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా వస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గంలోని యువకులు భారీ సంఖ్యలో తరలిరావాలని పార్టీ నాయకులు కోరారు.

విజయవంతం చేయాలి..

నవీపేట, నవంబర్ 1: బోధన్ పట్టణంలోని శక్కర నగర్ క్రీడా మైదానంలో గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువగర్జన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల యువజన మండల అధ్యక్షుడు మంత్రి సాయికుమార్‌గౌడ్(డాన్‌సాయి), మండల యువజన సంఘం ప్రతినిధులు దొంత ప్రవీణ్‌కుమార్, తహేర్ జాఫర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్ రావు, పార్టీ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల నుంచి ఆరువేల మంది యువకులు సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు ఒడ్డె సాయిలు, ఆర్షద్, తహేర్ జాఫర్, మోస్రా సతీశ్ పాల్గొన్నారు.

'ధాన్యం దళారులకు విక్రయించవద్దు'

ఆర్మూర్‌టౌన్/ఏర్గట్ల, అక్టోబర్1: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల సమీపంలో, పెర్కిట్‌లో మెప్మా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రారంభించారు. 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2203, 'బీ' గ్రేడ్ ధాన్యానికి 2183 మద్దతు ధర పొందాలని అన్నారు.

ఘనంగా పత్రీజీ జన్మదిన వేడుకలు

నందిపేట్, నవబర్ 1: పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ (పీఎస్ఎస్ఎం) వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను పీఎస్ఎస్ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నూత్‌పల్లి గ్రామంలో శివ శక్తి పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణ కర్తలు వసంతలక్ష్మీ గంగాధర్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. సమావేశానికి వచ్చిన వారితో ధ్యానం చేయించి 200 మందికి భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా ధ్యానం ఆవశ్యకతను వివరించారు. శివశక్తి పిరమిడ్ ధ్యాన మందిరాన్ని సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ నీలిమా ప్రారంభించారు. పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ సాయికృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు దయానంద్, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చిప్ప ప్రవీణ్‌కు డాక్టరేట్ ప్రదానం

భీమ్‌గల్, నవంబర్ 1: తాను ఉస్మానియ విశ్వ విద్యాలయం 83వ స్నాతకోత్సవంలో అడాబ్ సీఈవో శంతన్ నారాయణ్ చేతుల మీదు డాక్టరేట్ అందుకుంన్నట్లు చేంగల్‌కు చెందిన చిప్ప ప్రవీణ్ బుధవారం తెలిపారు. డాక్టరేట్ రావడంపై పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి చెందిన చిప్ప ప్రవీణ్‌కు డాక్టరేట రావడంపై ఎంపీపీ ఆర్మూర్ మహేశ్ అభినందనలు తెలిపారు.

పట్టా అందుకుంటున్న ప్రవీణ్

రాష్ట్రస్థాయి క్రీడలకు సుంకెట్ విద్యార్థుల ఎంపిక

మోర్తాడ్, నవంబర్2: రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలకు సుంకెట్ పాఠశాల నుంచి 24 మంది విద్యార్థులు బాలుర, బాలికల విభాగాల్లో ఎంపికయ్యారని హెచ్ఎం సంతోష్‌కుమార్ బుధవారం తెలిపారు. బుధవారం పాఠశాలలో వారిని ఎస్ఎంసీ చైర్మన్ గంగాప్రసాద్ అభినందించారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

మాక్లూర్, నవంబర్ 1: విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ డిపార్ట్‌మెంట్ డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సై సుధీర్, ప్రిన్సిపాల్ గణేశ్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణలో భాగంగా కరాటే..

కరాటే సాధన చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి, నవంబర్ 1 : తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లిలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలికలకు కరాటే శిక్షణ ప్రారంభించామని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయన్న బుధవాం తెలిపారు. శిక్షణ 3 నెలల పాటు నిర్వహించాలని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, కరాటే శిక్షకులు అభినాష్, శివానీ పాల్గొన్నారు.